VARTHAA SAKSHAMU

RNI.Title Code: APTEL/25/A5153

వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

నిజమైన వార్తలు • నిష్పక్షపాత విశ్లేషణ • ప్రజల పక్షాన అక్షరం

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 08 | సోమవారం 8 జూన్, 2026 | పేజీలు : 8 | వెల : 2/-

శ్రీశైల దేవస్థాన అన్నప్రసాద వితరణకు దాతల విరాళం

శ్రీశైలం జూన్ 7 వార్త సాక్ష్యం

శ్రీశైల దేవస్థానంలో ఆదివారం అన్న ప్రసాద వితరణకు, పెద్ది రవీంద్ర ఏలూరు వారి ఆధ్వర్యంలో 1,01,116/-లను పర్య వేక్షకులు కే, అయ్యన్నకు ఈ విరాళాన్ని అందజే యడం జరిగింది. దాతకు తగు రసీదు, ప్రసాదాలు, శేష వస్త్రం అందజేయ బడ్డాయి.

దేవస్థానంలో పల్లకీ ఉత్సవం

శ్రీశైలం జూన్ 7 వార్త సాక్ష్యం

శ్రీశైల దేవస్థానంలో ఆదివారం లోక కల్యాణం కోసం దేవస్థానంలో రాత్రి సమయంలో స్వామి అమ్మ వార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఈ పల్లకీ ఉత్సవం పౌర్ణమి మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరుపుతారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ చేస్తారు అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు చేసి శివ భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పిస్తారు.

శ్రీశైల ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలం జూన్ 7 వార్త సాక్ష్యం

శ్రీశైల దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమం ఆదివారం శ్రీ ఎల్.సి.ఈ. కళానిలయం, ప్రకాశంజిల్లా వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ప్రతిరోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమములో గణేశపంచరత్నం,శివ మంగళం, నమశ్శివాయతే, భో..శంభో, కాలభైరవాష్టకం తదితర గీతాలకు మేఘన, మనశ్విని, వేదాంజలి, సహస్రాక్షర, శ్రీకళ తదితరులు నృత్యప్రదర్శన చేసి నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడు తున్నాయి. శ్రీస్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

శ్రీశైలంలో అన్నదానానికి 5 లక్షలు విరాళం

- శ్రీశైలం మల్లికార్జున స్వామి భ్రమరాంబికా దేవి ఆశీస్సులతో అన్నదానం
- దేవస్థానం అధికారులకు నగదు అందజేసిన దాత
- రావులపాలెం కి చెందిన ఎస్. వి. వి. సత్యనారాయణ రెడ్డి

శ్రీశైలం జూన్ 7 వార్త సాక్ష్యం

దేశంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీశైలం పుణ్యక్షేత్రంలో అన్నదాన కార్యక్రమానికి ఎస్.వి.వి. సత్య నారాయణ రెడ్డి, రావులపాలెం కు చెందిన దాత మొత్తం రూ. 5 లక్షలను ఆదివారం దేవస్థానం అన్నప్రసాదవితరణకు విరాళంగా సమర్పించారు. వారి పేరుతో రూ. 1,00,000/-లు మరియు వారి కుటుంబసభ్యులు మరో నలుగురు పేరుతో ఒక్కొక్కరి పేరుతో రూ. 1,00,000/-ల చొప్పున విరాళంగా చెల్లించడం జరిగింది. కుటుంబ సభ్యులతో కలిసి ఎస్. వెంకటరెడ్డి ఆదిలక్ష్మి, ఎస్.వి.ఆర్. హర్షిణి, ఎస్.వి. ఎల్. హరిణి ఎస్. నిహారిక పేరున ఆయా విరాళాలు సమర్పించడం జరిగింది. సంబంధిత మొత్తాన్ని దాతలు అన్నప్రసాద వితరణ సహాయ కార్య నిర్వహణాధికారి వై. సతీష్ మల్లిక్‌కు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు.

శ్రీశైల దేవస్థానంలో యోగా శిక్షణా కార్యక్రమం

- రెండవ రోజు కొనసాగిన యోగా శిక్షణా
- శిక్షణలో పాల్గొన 600 మందికిపైగా యోగసాధకులు
- నేడు గంగాధర మండపం వద్ద యోగా ప్రత్యేక కార్యక్రమలు

శ్రీశైలం జూన్ 7 వార్త సాక్ష్యం

యోగాంధ్ర కార్యక్రమములో భాగంగా ఆదివారం శ్రీశైలం దేవస్థానం పరిధిలో నిర్వహిస్తున్న యోగా శిక్షణా కార్యక్రమం రెండవ రోజు విజయవంతంగా కొనసాగించారు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేసేందుకు శ్రీశైల ఆలయ కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు శిక్షణ కేంద్రాన్ని పరిశీలన చేశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీశైలం పుణ్యక్షేత్రం పరిధిలో ఈ శిక్షణా కార్యక్రమం ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. చంద్రవతి కల్యాణమండపంలో జరిగిన ఈ శిక్షణా కార్యక్రమములో 600 మందికి పైగా యోగసాధకులు పాల్గొని యోగా శిక్షణను పొందడం జరిగిందన్నారు. దేవస్థానం సిబ్బంది, స్థానికులు శివ సేవకులతో పాటు యాత్రికులు ఈ యోగా శిక్షణలో పాల్గొన్నారన్నారు. మహారాష్ట్ర నుంచి వచ్చిన కొందరు శివ సేవకులు ఈ యోగా శిక్షణను పొందడం హర్షించ దగ్గ విషయమని కొనియాడారు.

నేడు ప్రత్యేక యోగా కార్యక్రమం

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నేడు ప్రత్యేక యోగా కార్యక్రమానికి ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కార్యనిర్వహణాధికారి పేర్కొన్నారు. ఇందుకోసం గంగాధర మండపం వద్ద ప్రత్యేక వేదిక కూడా ఏర్పాటు చేసి గంగాధరమండపం నుంచి నందిమండపం వరకు ఈ యోగా కార్యక్రమాన్ని నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు సిద్ధంగా ఉంచామని తెలిపారు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు స్థానికులు,యాత్రికులు కార్యక్రమములో పాల్గొని, యోగాపట్ల అవగాహన కల్పించుకోవాలని కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాస రావు తెలియజేశారు. శిక్షణా కార్యక్రమములో ముందుగా ప్రముఖ యోగా గురువు యోగాచార్య గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యోగా నిత్య జీవితంలో ఒక భాగం కావాలన్నారు. యోగసాధన వలన ఆరోగ్యపరంగా ఎన్నో ప్రయోజనాలుకలుగుతాయన్నారు. అందుకే యోగా ప్రపంచవ్యాప్తంగా అమితమైన ఆదరణను పొందుతుందన్నారు. కార్యక్రమములో అందరిచేత ఓంకారజపాన్ని చేయించడం జరిగింది. అనంతరం పలు సూక్ష్మవ్యాయామాలు చేయించబడ్డాయి. చివరగా సాధకులచేత పలు యోగాసనాలు వేయించబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భక్తులు ప్రజలు పర్యాటకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

నేడు శ్రీశైలంలో జరిగే ఏర్పాట్లను పరిశీలన నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ

- విజయవంతంగా నిర్వహించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు
- శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వాహక అధికారి శ్రీనివాసులతో కలిసి జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణ

శ్రీశైలం జూన్ 7 వార్త సాక్ష్యం

నేడు శ్రీశైలంలో జరిగే యోగేంద్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా శ్రీశైల దేవస్థానం కార్యనిర్వాహక అధికారి శ్రీనివాసులు చేసిన ఏర్పాట్లపై నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఆదివారం శ్రీశైలంలో యోగా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ దేవస్థానం అధికారులకు ఏర్పాట్ల పై సమీక్ష పర్యవేక్షణ చేశారు ఆలయ పరిధిలో జరిగే యోగాంధ్రకు ప్రజలు భక్తాదులు పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేసే విధంగా అధికారులు ప్రత్యేక

చొరవ తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు మీరు వెంట శ్రీశైల దేవస్థానం అధికారులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కొత్తపల్లి ఎస్ఐ జయ శేఖర్

కొత్తపల్లి జూన్ 7 వార్త సాక్ష్యం

డిజిటల్ యుగంలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండటం చాలా అవసరమని కొత్తపల్లి ఎస్సై అర్.జయ శేఖర్ ఆదివారం మండల ప్రజలకు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ మోసగాళ్ల నుంచి రక్షణ పొందడానికి మరియు ఆన్‌లైన్ భద్రతను పాటించడానికి ఈ క్రింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటిం చాలన్నారు. సైబర్ నేరగాళ్లు వాట్సాప్, టెలిగ్రామ్ లేదా ఎస్ఎంఎస్‌ల ద్వారా నకిలీ ఏపీకే ఫైల్స్ మరియు అనధికారిక యాప్‌ల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి, ఎందుకంటే వీటి ద్వారా స్మార్ట్‌ఫోన్‌లు హ్యాక్ అయ్యి బ్యాంక్ ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉంది. సైబర్ నేరగాళ్లు వాట్సాప్, ఎస్ఎమ్ఎస్ లేదా సోషల్ మీడియా లింకుల ద్వారా ఆకర్షణీయమైన ఆఫర్లు, నకిలీ లోన్‌లు లేదా ప్రభుత్వ పథకాల పేరిట ఈ -చలనా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పీఎం కిసాన్, ట్రాఫిక్ చలానా లు ఇన్విటేషన్ లింకులు పంపిస్తారన్నారు. అమాయకపు ప్రజలే లక్ష్యంగా సైబర్ కేటుగాళ్లు రోజుకో ఓ కొత్త తరహా దోపిడీకి పాల్పడు తున్నారు. ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైతే, ఆలస్యం చేయకుండా వెంటనే కేంద్ర ప్రభుత్వ జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు లేదా అధికారిక పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయవచ్చు అని తెలిపారు.

శ్రీశైలం నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్‌గా మోమిన్ షబానా నియామకం

ఆత్మకూరు జూన్ 7 వార్త సాక్ష్యం

ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ రాష్ట్రస్థాయి వెబ్ మీటింగ్ సందర్భంగా రాష్ట్ర నాయ కులు శ్రీశైలం నియోజక వర్గానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకు న్నారు. ఈ సందర్భంగా బిఎల్ఎ -1 (బూత్ లెవల్ ఏజెంట్-1)అసెంబ్లీ కన్వీనర్ గా మోమిన్ షబానాని నియమించడం జరిగింది. ఆమె నియోజక వర్గంలో బిజెపి పార్టీ బలోపేతం, ఓటరు జాబితాల పరిశీలన, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, అలాగే ఎన్నికలకు సంబంధించిన కార్యకలాపాల ను సమర్థవంతంగా నిర్వహించే బాధ్యత లను ఆమెకు అప్పగించారు. ఈ నియామకం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ మోమిన్ షబానా కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మోమిన్ షబానా మాట్లాడుతూ,పార్టీ అధిష్టానం తన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటూ శ్రీశైలం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు